


## అంగన్‌వాడీలు ఈనెల 8వ తేదీ విధుల్లో చేరాలి



**నెల్లూరు టౌన్, జనవరి 7, ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని 12 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీలు ఈనెల 8వ తేదీ సోమవారం తప్పనిసరిగా విధుల్లో చేరాలని లేదంటే శాఖాపరమైన చ ర్యలు తప్పవని ఐసీడీఎస్ జిల్లా పీడీ బి.హేన సుజన్ పేర్కొన్నారు. ఆదివారం ఆమె తన కార్యాలయంలో మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం ఆరు నెలల పాటు సమ్మె చేయడం నిషేధించినట్లు ఆమె సూచించారు. అంగన్‌వాడీలు సమ్మె చేయడం వల్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో అనేక సేవలకు అంతాయం కలుగుతుందని ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. వెంటనే అంగ న్‌వాడీలు తమ విధుల్లో చేరి యధాతధంగా సేవలు అందించాలని ఆమె కోరారు. జిల్లాలోని చైల్డ్ డవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలకు అవగాహన కల్పించి ఈ నెల8 వ తేదీ తమ తమ అంగన్‌వాడీ కేంద్రాలలో విధుల్లో చేరే విధంగా కృషి చేయాలని జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ కోరారు.

## శ్రీ ముందర పొట్టెమ్మ తల్లికి వెండి కిరీటం బహుకరించిన ఎన్.ఎస్.ఎన్.మోహన్



**కావలి రూరల్, జనవరి 7 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం సమీపాన వేంచేసియున్న అమ్మలగన్న అమ్మ శ్రీశ్రీశ్రీ ముందర పొట్టెమ్మ తల్లికి ఆదివారం ఎన్ఎస్ఎన్ మోహన్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, హైదరాబాద్ కెనడి హాలిడేస్ సిఇవో ఎన్.ఎస్.ఎన్.మోహన్, ఆయన సతీమణి విజయలక్ష్మి, కుమారులు నారాయణ శ్రీతేజ,నారాయణ భరత్, కుటుంబ సభ్యులు భారీ వెండి కిరీటాన్ని, పట్టు వస్త్రాలు బహుకరించారు. ఎన్.ఎస్.ఎన్.మోహన్ కుటుంబ సభ్యులు నైవేద్యాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి వెండి కిరీటాన్ని ధరింపజేశారు. వెండి కిరీటంలో వున్న అమ్మవారిని భక్తులు, ప్రజలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ మా ఎన్ఎస్ఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా పలు ఆలయాలకు వస్తువులు బహుకరించడం జరిగిందన్నారు. ముందర పొట్టెమ్మ తల్లి దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరికి వుండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందని తెలిపారు. అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ముందర పొట్టెమ్మ తల్లి దేవస్థాన కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారికి వెండి కిరీటాన్ని అందజేసిన ఎన్.ఎస్.ఎన్.మోహన్ కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా వుండాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు పులగం రామారావు, ఓగిరాల సుధాకర్, ఎల్లంగారి పార్వతయ్య, చిరంజీవి, సుధాకర్, బెజవాడ శకుంతల, పులగం ప్రసాద్, పులగం మోహన్‌రావు, మోహన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో పలువురు సీఐల బదిలీ

**నెల్లూరు క్రైమ్, జనవరి 7, ప్రభాతవార్త** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పలువురు సీఐలు బదిలీ అయ్యారు. నెల్లూరు నగర చిన్న బజార్ సీఐగా అశోక్ కుమార్ బదిలీ అయ్యారు. దర్గామిట్ట సీఐ బీవీవీ సుబ్బారావు, గుంటూరు రేంజ్‌కి బదిలీ కాగా అల్తాజ్ హుస్సేన్ దర్గామిట్ట సీఐగా పొన్నూరు నుండి బదిలీపై రానున్నారు. నాయుడుపేట రూరల్ సీఐ వీర సోమయ్య గుంటూరు రేంజ్ వీఆర్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో డి.జగన్‌మోహన్‌రావు రానున్నారు. నాయుడుపేట టౌన్ సీఐ బాపట్ల జిల్లా సంతమాగులూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వి.శ్రీనివాసరెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు గుంటూరు ఐజీ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

## కావలి రూరల్ మండలాన్ని మోడల్ మండలంగా తీర్చిదిద్దుతాం



**కావలి రూరల్, జనవరి 7 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలాన్ని అన్ని సదుపాయాలతో మోడల్ మండలంగా తీర్చిదిద్దుతామని రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు తెలిపారు. కావలి రూరల్ మండలం చెన్నాయపాళెం పంచాయతీలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగింపు సందర్భంగా ఎంపి బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు అందజేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసి ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలియజేయాలని కోరారు. చెన్నాయపాళెం పంచాయతీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న బీద మస్తాన్‌రావు, ప్రతాప్‌కుమార్‌రెడ్డిలకు కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. మేళతాళాలతో, భారీ బాణాసంచా కాల్చి భారీ గజమాలలు వేసి దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించి పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి బీద, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు మాట్లాడారు.కావలి రూరల్ మండలాన్ని మోడల్ మండలంగా తీర్చే బాధ్యత మా ఇద్దరిది అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ప్రపంచ పటంలో కావలి నియోజకవర్గాన్ని అత్యంత అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా వుంచుతామన్నారు. కావలి మండలం పారిశ్రామికవాడగా తయారవుతుందన్నారు. ఇటు రామాయపట్నం, అటు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ రెండు సియం జగన్మోహన్‌రెడ్డి సహకారంతో నెరవేర్చుకున్నామని తెలిపారు. కావలి రూరల్ మండలం నుండి నెల్లూరు వరకు కోస్టల్ ఆనుకొని రోడ్డు ప్రతిపాదన పెట్టామని అది కూడా త్వరలో నెరవేర్చడం జరుగుతుందన్నారు. మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికలలో ఇక్కడ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని, అక్కడ సియంగా జగన్మోహన్‌రెడ్డిలను గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాసకిరణ్, వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు గంధం ప్రసన్నాంజనేయులు, నాయుడు రాంప్రసాద్, నాగన్నగారి శ్రీనివాసులు, పొన్నాతి చలపతిరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు అండగా తెలుగుదేశం



**నెల్లూరు,జవనరి7 ప్రభాతవార్త-విద్య** ఆర్యవైశ్యులకు అండగా ఎల్లప్పుడు తమ పార్టీ ఉంటుందని, తెలుగుదేశం పార్టీ నాయులు, మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నగరంలోనిస్థానిక మైపాడు రోడ్డులోని కేపిఆర్ కళ్యాణమండపంలో జరిగిన అర్బన్‌ఆర్యవైశ్యసంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనగావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 2024లో రానున్నది ప్రజా ప్రభుత్వమేనని దీమా వ్యక్తంచేశారు. కియా కార్ల తయారీ కంపెనీ ని రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు తమ అధినేత చంద్రబాబు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కియా కార్లు ఎక్కడ విక్రయించినా రాష్ట్రానికి వాటా ఉంటుందన్నారు. వైశ్యులు అందరూ బాగా వ్యాపారాలు సాగించి సక్రమంగా ట్యాకు ్స లు కడితే వచ్చే ఆదాయంతో రాష్ట్రాన్ని మరింత అబివృద్ధి చేసుకోవచ్చన్నారు. రానున్నతమ ప్రభుత్వం ఎటువంటి ఒడిదుడుకులు లేకుంగడా సంక్షేమం, అభివృద్ధి రెండింటిని కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, అబ్దుల్ అజీజ్, మాడిమాల మదు, సుందర్,రాజు, కోట సత్యనారాయణ, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామికి రూ.2,00,232 విరాళం

**పెంచలకోన(రాపూరు),జనవరి7ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తులురూ.2,00,232 విరాళాన్ని అందజేశారు. తిరుపతి జిల్లా,నాయు డుపేట మండలం,కోనేటి రాజుపాలెం గ్రామానికి చెందిన ముప్పాళ్ళ జయరామరాజు,వారి ధర్మపత్ని సంపూర్ణమ్మల జ్ఞాపకార్ధం వారి కుమారులైన ముప్పాళ్ళ రవీంద్ర రాజు,ముప్పాళ్ళ అర్జున్ రాజు, ముప్పాళ్ళ చంద్రరాజు, ముప్పాళ్ళ మురళీ రాజు, ముప్పాళ్ళ శేఖర్ రాజులుఈ మొత్తాన్ని రెండు డీ.డీల రూపంలో అందజేశారు. ఇందులో స్వామి వారి నిత్య అన్నదానానికి రూ.1,00,116లు స్వామి వారి ఆలయం అభివృద్ధికి రూ.1.00.116లు అందజేశారు. స్వామి వారి ఆలయానికి విరాళం అందించినదాతలకు ఆలయ సిబ్బంది స్వామి వారి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ఇఒ కె. జనార్ధన్ రెడ్డి,ఆలయ ప్రధానార్చకులు సీతారామయ్య స్వామి,పెంచలయ్యస్వామి,సీనియర్ సహాయకులు పి.లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

# వైసీపీ ఎంపీ స్థానానికి నేనే పోటీ చేస్తున్నా- వీపీఆర్




**నెల్లూరు సిటీ, జనవరి 7, ప్రభాతవార్త** వైసీపీ తరుపున నెల్లూరు ఎంపీ స్థానానికి తానే పోటీ చేస్తున్నానని జిల్లా వైసీపీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించారు. మాగుంట లేఅవుట్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఈనెల 19న విజయవాడలో నిర్వహించనున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సంబంధించి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో పలువురు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి గుర్తుగా దాదాపు 404 కోట్ల రూపాయలతో స్వరాజ్ మైదానంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని మ్యూజియాన్ని తీర్చిదిద్దడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహంతో పాటు మినీ థియేటర్, స్కై లైటింగ్, ఫౌంటెన్లు, ఫుడ్ కోర్టులు వంటి అనేక వసతులు కల్పించారన్నారు. సామాజిక న్యాయం విషయంలో సీఎం జగన్ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. సామాజిక న్యాయానికి ప్రతీకగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జనవరి 19వ తేదీన జరిగే ప్రారంభోత్సవానికి అనుబంధంగా జిల్లా స్థాయిలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో జనవరి 8,9వ తేదీల్లో అసెంబ్లీ స్థాయి సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు. జనవరి 9వ తేదీ నుంచి 12వరకు గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో సమావేశాలు నిర్వ హిస్తారని చెప్పారు. ప్రతి సచివాలయం పరిధిలో ఐదుగురిని ఎంపిక చేసి విజయవాడలో జనవరి 19న జరిగే ప్రారంభోత్సవానికి వెళ్లేలా ప్రణాళిక చేయాలన్నారు. విజయవాడకు వెళ్లలేని వారికి వీడియో టెలికాస్ట్ ద్వారా కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం అవుతుందని అన్నారు.

**ఎంపీ స్థానానికి నేనే పోటీ చేస్తున్నా:** ఇటీవల పలు మీడియాల్లో ప్రచారం అవుతున్న అసత్య అంశాలపై జిల్లా వైసీపీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్పష్టత చేశారు. వైసీపీ తరుపున నెల్లూరు ఎంపీగా పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. తన ప్రమేయం లేకుడా మీడియాలో జరుగుతున్న ప్రచారం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. వాటి గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. అలాంటి అసత్యప్రచారాలు సరికాదని అన్నారు. ఎలాంటి అపోహలు వద్దని, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు వివరించారు. దాంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మహిళా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి, జిల్లా యూత్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కామరాజు, ఇతర కార్పొరేటర్లు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ హ్యాండీక్యాఫ్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నెల్లూరు అర్బన్,జనవరి7,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండీక్యాఫ్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 2024టేబుల్ క్యాలెండర్‌ను ఏపీయన్‌జీఏఎస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి పెంచలరావునాయుడు,వెంకట స్వామిలచే ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండీక్యాఫ్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.కుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మస్తానయ్య గంగాధర్‌ల అధ్యక్షతన నెల్లూరు దర్గామిట్టలోని యన్‌జీఓ భవనంలో క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండీక్యాఫ్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు వారి సమస్యలను జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెం చలరావు దృష్టికి తీసుకురావడం జరిగింది.బధిరులు ఇచ్చిన సమస్యలను జిల్లా కలెక్టర్ హరినారాయణన్,రాష్ట్ర యన్‌జీఓ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాసరావు,కె.వి.శివారెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బి.వెంకటేశ్వ ర్లు, అసోసియేట్ అధ్యక్షులు యన్.ఆంజ నేయ వర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఈ కరుణమ్మ,యన్.మధు,తదితరులు పాల్గొన్నారు.

# అర్హతే ప్రమాణంగా గడపదాటకుండా సంక్షేమ పథకాలు



**మనుబోలు,జనవరి 7ప్రభాతవార్త** రాష్ట్రంలో అర్హతే ప్రమాణంగా అర్హులైన వారికి ఫించన్‌లు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి డాక్టర్ కాకాణీ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆదివారం మనుబోలు మండలంలోని వీరంపల్లి గ్రామంలో ఆయన వైయస్‌ఆర్ ఫించన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కాకాణీ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.3 వేల ఫించన్ ఇస్తున్నట్లు తెలిపారు.ఎన్నికలసమయంలో చెప్పిన విధంగా అన్ని హామీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నెరవేర్చినట్లు మంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున ఫించన్‌లు, ఇతర సంక్షేమ కార్యక్రమాలను వాలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు చేర్చుతున్న ఘనత జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. మద్యవర్తుల ప్రమేయం లేకుండా సచివాలయాల ద్వారా పారదర్శకంగా ఫించన్‌లను రూ. 3 వేల నుండి 10 వేల వరకు ప్రతి నెల రాష్ట్ర వ్యాప్తంగా 66,08,225 మంది లబ్ధీ దారులకు రూ. 1959 కోట్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలో 3,19,952 మందికి రూ.95.54 కోట్లు ఇస్తుండగా ఒక్క సర్వేపల్లిలోనే 40.732 మందికి గాను రూ.12.25 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వీరంపల్లి పంచాయితీలో రూ.2.46 కోట్లతో నిర్మించిన సిమెంటు రోడ్లు, డ్రైన్‌లు మంత్రిప్రారంభించారు. వీరంపల్లి పంచాయితీలో తమ ప్రభుత్వ హయంలో రూ.11 కోట్ల రూపాయిల అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి సాంబశివా రెడ్డి, యంపీపీ వజ్రమ్మ, తహశిల్దార్‌శివకృష్ణయ్య, యంపీడీఓ ప్రసాద్, వైసిపి నాయకులు బొమ్మిరెడ్డి హరగోపాల్ రెడ్డి, జెట్టి సురేంద్ర రెడ్డి, సుధాకర్ మన్నెమాల సాయి మోహన్ రెడ్డి, మారంరెడ్డి ప్రదీప్ రెడ్డి, మన్నెమాల సుదీర్ రెడ్డి, నారపరెడ్డి,కిరణ్ రెడ్డి, గుండాల ఆదినారాయణ,ముంగర రవీంద్రా రెడ్డి, తదితరులున్నారు.

# జీవో నెంబరు 2 ఎస్మా పత్రాలను దగ్ధం చేసిన అంగన్‌వాడీలు




నెల్లూరు టౌన్, జనవరి 7, ప్రభాతవార్త అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు యూనియన్ నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని వేదాయపాలెంలో ఉన్న బాబు జగజ్జీవన్‌రావు విగ్రహం ముందు జీవో నెంబరు-2 ఎస్మా పత్రాలను దగ్ధం చేసి అంగన్‌వాడీ కార్మికులు తమ నిరసన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయు నెల్లూరు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్ప్‌ర్స్ యూనియన్ నెల్లూరు రూరల్ కార్యదర్శి సంపూర్ణ మాట్లాడుతూ 27 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్మికులు గతంలో పాదయాత్ర సందర్భంగా అసెంబ్లీ సాక్షిగా జగన్‌మోహన్‌రెడ్డి పక్క రాష్ట్రమైనా తెలంగాణ కంటే రూ.1000 రూపాయలు ఎక్కువ ఇస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చకపోగా, అంగన్‌వాడీ కార్మికులపై జీవో నెంబరు 2ను తీసుకొచ్చి ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తున్నట్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఈ చట్టం అత్యవసర సేవలు నిలుపు వేసి ప్రజలకు ఆటంకం కల్పిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల పరిధిలోకి ఉపయోగించేదని, స్కీం వర్కర్లు అయినటువంటి అంగన్‌వాడీలపై ఉపయోగించడం సిగ్గుచేటని అన్నారు. ఐసీడీఎస్ కు 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం నుంపడి కేవలం 40శాతం నిధులు మాత్రమే భరిస్తుందని వీటి ద్వారా ఈ సంస్థ నడుస్తుందని జగన్‌మోహన్‌రెడ్డి వారి సలహాలదారులు 52 మంది గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఇప్పటికైనా జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని లేని పక్షంలో అంగన్‌వాడీ అక్క చెల్లెమ్మలకు సీఐటీయు అండగా ఉంటుందని వారి పోరాటంలో సీఐటీయు అనుబంధ సంఘాలైన అన్ని రంగాల కార్మికులు ఉద్యమిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, సీఐటీయు నాయకులు బత్తల కృష్ణయ్య, దేవతాటిసంపత్‌కుమార్, షేక్ కాలేషా, అంగన్‌వాడీ రూరల్ అధ్యక్షులు కుమారి, అంగన్‌వాడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్‌ని కుదించిన ఘనుడు జగన్



నెల్లూరు జనవరి 7, ప్రభాతవార్త-వైద్యం బీసీలకు ఉన్న 34 రిజర్వేషన్ని 24శాతానికి కుదించి, వారికి తీరని అన్యాయం చేసిన ఘనుడు జగన్ అని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఎమ్మెల్సీ బిటి నాయుడు,జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌లు ధ్వజమెత్తారు. ఆదివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వారు జయహో బీసీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించి, అనంతరం జయహో బీసీ బుక్‌లెట్‌లను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకి అవకాశం కల్పించిన ఘనత దివంగత, మాజీ ముఖ్యమంత్రి తారక రామారావుదేనన్నారు. బీసీలను అభ్యున్నతిలోకి తీసుకు రావాలనే ఆలోచనతో ఆనాడు 34శాతం రిజర్వేషన్‌ని తీసుకొచ్చాడన్నారు. దానిని ఈ దుర్మార్గుడైన జగన్ 24శాతానికి కుదించేశాడని మండిపడ్డాడు. రాజకీయాల్లో ఏవర్గంవారైనా రాణించాలంటే వారి మాటలు చట్టసభల్లో వినిపించినప్పుడే వారి అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.బీసీలకు చెందాల్సిన రూ.75వేలకోట్ల నిధులను దారిమళ్లించి, 13జిల్లాలకి 13 బీసీ భవనాలను విడుదల చేస్తే వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆయన ఆరోపించాడు. అన్నివర్గాల ప్రజలకి సమన్యాయం చేస్తున్న ఏకైక సీఎం ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క చంద్రబాబునాయుడేనన్నారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిననాటి నుండి రాష్ట్రంలో బలహీనవర్గాలపై దాడులు, కేసులు, అరాచకాలు పెరిగిపోయాయన్నారు. వాటిని నియంత్రించాలని పదేపదే టీడీపీ చెపుతున్నా ఈ ప్రభుత్వంలో చలనంలేదన్నారు. మోసపు వాగ్దానాలు, భూటకపు ప్రకటనలు చేసుకోవడం, సోషల్ మీడియాతో ఇతర పార్టీలపై బురదచల్లడం తప్పితే, వైసీపీ నేతలకి ప్రజాభివృద్ధి చేయాలనే ఆలోచనేలేదన్నారు. అబ్దుల్‌అజీజ్ మాట్లాడుతూ బీసీలందరూ వారి కాళ్ళ మీదవారు నిలబడుతారన్న ఉద్దేశ్యంతోనే ఆదరణ పథకం తీసుకొచ్చామన్నారు. డబ్బులు ఇస్తే ఖర్చు అయిపోతాయని, అదే పనిముట్లు ఇస్తే తద్వారా పనిని శ్రద్ధగా చేసుకోవడంతోపాటు, మరొకరికి ఉపాధి కలిగించే అవకాశం ఉంటుందని ఆ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డబ్బులు ఇచ్చినట్టే ఇచ్చి, పన్నులరూపంలో మరలా వాటిని జగన్ తీసేసుకుంటున్నాడని విమర్శించాడు. మనందరి భవిష్యత్తు బాగుండాలంటే 2024లో టీడీపీకి ఓటువేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజలకు చంద్రబాబుని సీఎంగా చూడాలని కోరుకుంటున్నారని, టీడీపీ అధికారంలోకి రావడం తథ్యమని అజీజ్ ధీమా వ్యక్తంచేశాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, ఆఫ్కాబ్ మాజీ చైర్‌పర్సన్ కొండూరు పాలిశెట్టి, పిఎల్ రావు, బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాతృత్వ పర్టిలిటి సెంటర్ ఉచిత వైద్యశిబిరం



**బుచ్చి జనవరి 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని స్థానిక షాది మంజిల్‌లో మాతృత్వ ఫర్టిలిటి సెంటర్ ఆద్వర్యంలో సంతాన ఫాపల్య వైద్యనిపుణులు డాక్టర్ పద్మలత,డాక్టర్ లక్ష్మీ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతు 20 నుండి 30 సంవత్సరాల లోపు పెళ్లి అయిన మహిళలో ఫర్టిలిటి అధికంగా ఉంటుందని సంతానం త్వరగా కలుగుతుందని ఆమె చెప్పారు. పురుషులు ఆల్కహాల్,స్మోకింగ్ వంటివి చేసినందువల్ల చాలా దుష్పప్రభావాలు ఉంటాయని వీర్యకణాలు తగ్గిపోయే అవకాశం ఉందని అన్నారు. మహిళలు హెల్తీ పుడ్ తీసుకోవాలని,ఫ్రూట్స్ ఎక్కువగా తినాలని ఆమె సూచించారు. మాతృత్వ ఫర్టిలిటి సెంటర్‌కి వచ్చేన అనేక మందికి సంతానం కలిగి సంతోషంగా ఉన్నారని ఆమె వివరించారు. ఉచిత వైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి తమ హాస్పటల్‌లో ఉచిత ఒపితోపాటు పరీక్షలను ఉచితంగా చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమెకోరారు.ఈకా ర్యక్ర మంలో పిఆర్‌ఒ ఇన్‌చార్జి సుకుమార్‌రెడ్డి,పిఆర్‌ఒ శ్రావణ్, ఎంబ్రియాలజిస్ట్ తుహనా పలువురు పాల్గోన్నారు.

## విద్యుత్ షాక్‌తో కౌలు రైతు మృతి



బిట్రగుంట, జనవరి 7 ప్రభాతవార్త బోగోలు మండలం విశ్వనాధరావుపేట మేజర్ పంచాయతీలోని కొత్తూరు గ్రామంలో ఆదివారం విద్యుత్ షాక్‌తో కృష్ణమోహన్(53) అనే కౌలు రైతు మృతి చెందినట్లు బిట్రగుంట ఎస్ఐ శేఖర్‌బాబు తెలిపారు. కుటుంబ సభ్యుల కథనం మేరకు కృష్ణమోహన్ కొత్తూరు నుండి తాళ్ళూరు వెళ్లే మార్గంలో పొలాన్ని కౌలు తీసుకుని సాగు చేస్తున్నాడు. వరినాట్లు వేసేందుకు సన్నద్ధం అవుతుండటంతో విద్యుత్ మోటర్ పనిచేయకపోవడంతో దానిని సరిచేస్తూ షాక్‌కు గురై దుర్మరణం చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు పోలీసులు నమోదు చేసి మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. కాగా రైతు పొలంలోనే రైతు దుర్మరణం చెందడంతో కొత్తూరు గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## ఆలయ అభివృద్ధికి భారీ విరాళం అందజేసిన పసుపులేటి



**కావలి రూరల్, జనవరి 7 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం కొత్తసత్రంలోని ఇందిరానగర్‌లో వున్న రామాలయం అభివృద్ధి కోసం పసుపులేటి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ 2 లక్షల రూ పాయల భారీ విరాళాన్ని అందజేసి గ్రామస్తుల మన్ననలు పొందారు. గ్రామంలో పర్యటిస్తున్న పసుపులేటి సుధాకర్‌ను స్థానిక ప్రజలు రామాలయం అభివృద్ధికి సహకరించాలని కోరగా ఆయ న రామాలయాన్ని సందర్శించారు. అక్కడి పరిస్థితులను తెలుసుకొని అప్పటికప్పుడే భారీ జనసందోహం మధ్య రామాలయం కమిటీ సభ్యులకు 2 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు పసుపులేటి సుధాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## యువతను మోసం చేసిన ముఖ్యమంత్రి



**కోవూరు, జనవరి 7ప్రభాతవార్త :** పాదయాత్రలో అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతకు ఉదోనయ గాలు కల్పిస్తామని ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి దుయ్యబట్టారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో ఆదివారం టీడీపీ సీనియర్ నాయ కులు , మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ చెంబేటి పెంచలయ్య, అనిల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వంద మందికి పైగా యువత వివిధ పార్టీలకు గుడ్‌బై చెప్పి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో ఒక్క పోస్టు కూడా భర్తీ చేసిన దాఖలాలు లేవన్నారు. కేవలం 5 వేలు జీతానికి వలంటీర్లను పెట్టుకుని వారిని పార్టీ ప్రచారానికే ఉపయోగించుకుంటున్నారన్నారు. ప్రస్తుతం నిరుద్యోగ యువత ఈ ప్రభుత్వం చేస్తున్న మోసాలను పూర్తిగా అవగాహన చేసుకుని తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఉవ్విల్లూరుతున్నారన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని , తమ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ఉద్యోగాలు రాని వారికి ఉద్యోగం వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి కూడా కల్పిస్తామన్నారు. యువనాయకుడు నారా లోకేష్ ఆంధ్ర రాష్ట్రంలో చేపట్టిన యువగళం పాదయాత్ర యువతలో పూర్తిస్థాయిలో ఉత్సాహం నిం పిందన్నారు. యువత అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ఈ ప్రభుత్వంలో ఒక్క పరిశ్రమ కూడా తేలకపోయిందని, గతంలో చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లో సాంకేతిక వ్యవస్థకు శ్రీకారం చుట్టి లక్ష లాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన నేత ఆయనే అన్నారు. అటువంటి పాలన మరలా రావాలని ప్రజలు, యువత కోరుకుంటున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వా నించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ ఎంపీపీలు రమణమ్మ, శ్రీకర్‌రెడ్డి, పార్టీ నేతలు సీహెచ్ చిన్నయ్య, మసూద్, మండల తెలుగు యువత అమర్ నాయుడు, నాటకరాణి వెంకట్, రమేష్, చెముకుల కృష్ణచైతన్య, శ్యామ్ సుందర్‌రెడ్డి, రఫీ, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## పింఛన్ల పెంపు చారిత్రాత్మకం



**కోవూరు, జనవరి 7ప్రభాతవార్త :** భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 3 వేలు పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని డీఎలడీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం పడుగుపాడు 3వ సచివాలయ పరిధిలో ఆదివారం పించన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రజల ముంగిటికే 33 పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అహ్మద్ బాషా, జలజీవన్ మిషన్ డైరెక్టర్ రాధాకృష్ణ, రాధయ్య, తదితరులు ఉన్నారు.

## చెకుముకిలో ద్వితియ స్దానంలో లుంబిని విద్యార్థులు



చేజర్ల జనవరి 7 ప్రభాతవార్త కావలి విశ్వదయ బాలుర హైస్కూల్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో చేజర్ల మండలానికి చెందిన లుంబిని ప్రవేటుస్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కె.కృష్ణకౌశిక్, బి .సిందుహాసిని ,హేమతేజాలు ద్వితీయ స్థానాన్ని కైవశం చేసుకున్నారు. ద్వితీయ స్థానం సాధించడంతో విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ బి .రమేష్ విద్యార్థులను ప్రశంసించారు. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## జన్‌భగీదారి అన్ని పాఠశాలలో నిర్వహించండి



కలువాయి జనవరి 7 ప్రభాతవార్త మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల నందు నేడు జన్మభగీదారి కార్యక్రమాన్ని నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి బాలకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి పాఠశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించాలని ఆయన కోరారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం అనే తీం మీద డ్రాయింగ్ ఎస్ఎ,రైటింగ్,క్విజ్ పోటీలను నిర్వహించాలని ఆయన తెలిపారు. అదే విధంగా కార్యక్రమంలో పాల్గోన్న ప్రజాప్రతినిధులు సమక్షంలో రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞనను చేయించాలని ఆయన కోరారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు



**కోవూరు, జనవరి 7ప్రభాతవార్త :** కోవూరు షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో జీతాలు కోసం కార్మిక ఉద్యోగులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి ఆదివారం నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉపాధ్యక్షుడు ఎన్. మోహన్‌రెడ్డి తమ నాయకులతో కలిసి నిరసన దీక్ష చేస్తున్న కార్మికులకు తమ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కార్మిక ఉద్యోగులకు, రైతులకు బకాయిలు చెల్లించి షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన టీడీపీ, వైసీపీలు ఈ ఫ్యాక్టరీని పూర్తిగా మూత పడేలా చర్యలు తీసుకున్నారన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఫ్యాక్టరీకి పూర్వ వైభవం కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికైనా ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం రైతులు కార్మికుల ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని బకాయిలు విడుదల చేయాలన్నారు. గతంలో జరిగిన పాదయాత్రలో ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో తమ పార్టీ అధి కారంలోకి వస్తే ఫ్యాక్టరీకి పూర్వ వైభవం తెస్తామని చెప్పిన మాట ఐదు సంవత్సరాలు అయినా పట్టించు కోలేదన్నారు.షుగర్ ఫ్యాక్టరీ ఎంప్లాయిస్ యూనియన్ చంద్రశేఖర్‌రెడ్డి, సూబ్బారావు, ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గణేష్‌బాబు, సిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్, కార్యదర్శి ముక్తార్ బాషా, రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు నసీమా, తదితరులు ఉన్నారు.

## సంక్షేమ వసతి గృహంలో ముందస్తు భోగి వేడుకలు



**కోవూరు, జనవరి 7ప్రభాతవార్త :** కోవూరులోని బీసీ బాలికల వసతి గృహ సముదాయంలో ముందస్తు భోగి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు కట్టెలను పేర్చి చప్పట్లు కొడుతూ భోగిమంటలను ఆస్వాదించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారు నాగభూషణమ్మ, తదిత రులు ఉన్నారు.

## ఎస్.కె రియాజ్‌ను పరామర్శించిన చేజర్ల సుబ్బారెడ్డి



**ఉదయగిరి,జనవరి7,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని వైసీపీ నాయకులు షేక్.రియాజ్‌ను మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి,జడ్పిటిసి మోడి రామాంజనేయులు ఆయన నివాసంలో పరామర్శించారు.ఈ సందర్భంగా చేజర్ల సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత కొద్దిరోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో పక్షవాతానికి గురై తిరిగి కోలుకుంటున్న రియాజ్‌ను వైసీపీ నాయకులు పరామర్శించడం జరిగిందని తెలిపారు.పార్టీలో కీలక వ్యక్తిగా ఉన్న రియాజ్ త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని తెలిపారు.షేక్.రియాజ్ త్వరగా కోలుకుంటున్నారని అతిత్వరలోనే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటానని ఆయన తెలిపినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ వక్స్‌బోర్డు డైరెక్టర్ ఎస్‌కె ఎస్‌దాని,ఉప్పుటూరి హరి,ఉప్పుటూరి శ్రీను,ఎస్‌దాని తదితరులు పాల్గొన్నారు.

## రామతత్వం చాలా గొప్పది



**బుచ్చి జనవరి 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పరిధిలోని కామాక్షి తాయి కాలనీ (పల్లిపాళెం)లో అయోధ్య శ్రీరామచంద్రుని అక్షింతల పంపీణి కార్యక్రమం నిర్వ హించారు. ఈకార్యక్రమంలో బిజెపి మండలాద్యక్షులు గండి.రఘు రామయ్య, విశ్వహిందూ పరిషత్ పెద్ద లు ఇనమడుగు వెంకటరమ ణారెడ్డి,ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ్ వద్ది .రవికుమార్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గంజం .పెంచల ప్రసాద్,మైనార్టీ మోర్చ జిల్లా అద్యక్షులు షేక్ .ఖాదర్‌బాషా స్థానికులతో కలిసి మొదట కామాక్షమ్మ కాలనీలో శ్రీశ్రీశ్రీ చెంగాళమ్మ పరమేశ్వరీదేవి ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరామచంద్రుని అక్షింతలు ఇంటింటికి పంపీణి చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికారప్రతినిధి గంజం .పెంచలప్రసాద్ మాట్లాడుతు భారతదేశ చారిత్రిక సాంస్కృతిక వైభవానికి అయోధ్యలోని రామమందిరం ప్రతిక అని రామతత్తం అంటే ఎన్ని కష్టాలు వచ్చినా ధర్మంవైపు నిలబడడమేనని బందాలు,భాంధవ్యాలకు విలువలనిస్తు హక్కుల కంటే భాద్యత గొప్పదని తెలియజేసిన ఆదర్శనీయులు శ్రీరామచంద్రుడని అన్నారు.ఈనెల 22 వ తేది ఉదయం 11 గంటల నుండి మద్యహ్నాం 1 గంట వరకు అయోద్యలోని శ్రీరామ జనభూమి తీర్ద క్షేత్ర ట్రస్టు ఆద్వర్యంలో 140 కోట్లు భారతీయుల ఆకాంక్ష మేరకు ప్రతిష్టాత్మకంగా నిర్మాణమైన అయోద్య రామమందిరంలో బాల రాముని యొక్క ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తిలకించాలని కోరారు. అదే రోజు సాయింత్రం 5 గంటలకు ప్రతి ఇంట్లో 5 దీపాలను వెలిగించాలని అలాగే పంపీణి చేస్తున్న అక్షింతలు దేవుని గదిలో భద్రపరచి ఇంట్లో వివాహం,పుట్టినరోజు తదితర కార్యక్రమాలు జరిగినప్పుడు శిరస్సుపై వాటిని ధరించాలని అన్నారు. ఈకార్యక్రమంలోబిజెపి మండల ప్రధానకార్యదర్శి పెజ్జాయి క్రిష్ణారెడ్డి,మైనార్టీమోర్చ ఉపాద్యాక్షులు షేక్.ఖాసిం,యువమోర్చ నాయకులు నిడి గల్లు శ్రీదర్,కామాక్షితాయి కాలనీ స్థానికులు పొమ్మిదిహరికృష్ణా, ఆరూరు మస్తానయ్య, ఆరూరు వెంకటేశ్వర్లు,చిత్తలూరు వెంకటనారాయణ, కోమటి కుంట్ల నారాయణ, రామభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.

## మద్దూరి కుటుంసభ్యులను పరామర్శించిన మేకపాటి



**వింజమూరు,జనవరి7,ప్రభాతవార్త** వింజమూరు పంచాయతీ పరిధిలోని నడిమూరు నివాసి వివేకానంద హైస్కూల్ హెడ్‌మాస్టర్ మద్దూరు కేశవులురెడ్డి తండ్రి మద్దూరి నారాయణరెడ్డి శుక్రవారం మృతిచెం దారు.విషయం తెలుసుకున్న ఉదయగిరి వైసీపీ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం వింజమూరుకు విచ్చేసి మద్దూరు కేశవులురెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి,సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయకు మార్‌రెడ్డి,మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి,మాజీ కన్వీనర్ మద్దూరి లక్ష్మీప్రసాద్‌రెడ్డి,వైసీపీ యువనాయకులు గణపం రమేష్‌రెడ్డి,సూరం వినోద్‌రెడ్డి,రఘురామిరెడ్డి,అంకినపల్లి నరసింహారెడ్డి, వసంత పాల్గొన్నారు.

## రజికుల రాజకీయ భవిష్యత్తుపై సమావేశం



బుచ్చి జనవరి 7ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో రజిక కుటుంబాలతో సమా వేశం నిర్వహించా రు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసిసెల్ అధికారప్రతినిది గంజం రాఘవేంద్ర,నెల్లూరు పార్లమెంట్ బిసిసెల్ కార్యదర్శి గంధం అంకయ్య, నెల్లూరు పార్లమెంట్ సాధికార రజిక సభ్యులు వల్లూరు శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు. ఈ సమావేశంలో భవిష్యత్తు ప్రణాళికను వారు చర్చించారు. ఈకార్యక్రమంలో ఏపి బిసి పెడరేషన్ బుచ్చి మండలం అద్యక్షులు తుమ్మల ప్రసాద్,గంజం మహేష్, వంగపాటి మాల్యాద్రి, మునుమూడి వాసు, చెన్నయ్య, బెల్లంకోండ సురేష్, రజక నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ముమ్మరంగా బుచ్చి బైపాస్‌లో సిమెంట్‌రోడ్డు పనులు

**బుచ్చి జనవరి 7ప్రభాతవార్త** ముమ్మరంగా బుచ్చి బైపాస్‌రోడ్డులో సిమెంట్‌రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఇటీవల కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి బుచ్చిరెడ్డిపాళెం బైపాస్‌రోడ్డులో సిమెంట్‌రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయాలు మంజూరు చేయడం జరిగింది.ప్రస్తుతం వున్న రోడ్డుకి ఇరువైపుల రోడ్డుని పెంచి త్వరితగతిన సిమెంట్‌రోడ్డు నిర్మాణాం చేస్తున్నారు. సిమెంట్‌రోడ్డు నిర్మాణం చేస్తున్నందువల్ల ట్రాపిక్‌ని పక్క రోడ్ల ద్వారా పంపిస్తున్నారు.సిమెంట్‌రోడ్డు నిర్మాణం పూర్తి అయితే వాహనదారులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

## ముస్లింల ఇస్తిమాలో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

**కావలి, జనవరి 7 ప్రభాతవార్త** సన్నిబోయిన నారాయణ కళ్యాణమండపంలో ఖైర్ ఎ ఉమ్మత్ కాన్ఫెరెన్స్ షహరి జమియత్ అహ్లే హబీజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఇస్తిమా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉత్తమ సమాజం పేరుతో సభను నిర్వహించడం జరిగిందని ముస్లిం పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, స్టేట్ నాయబ్ అమీర్ కరీం సాహెబ్, రైస్ మిల్లర్స్ అధ్యక్షులు ఈతముక్కల బాలమురళిరెడ్డి, కొత్త మసీదు అధ్యక్షులు షేక్ నజీర్ అహ్మద్, కార్యదర్శి షేక్ జమీర్, సయ్యద్ ఇలియాజ్, పఠాన్ దస్తగిరి, సయ్యద్ ఇంతియాజ్, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, షేక్ షాహుల్ హమీద్, మండలి కృష్ణారావు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, రామమోహన్‌రెడ్డి, పఠాన్ ఇర్ఫాన్, సులేమాన్, రెహ్మాన్, మాబాషా, పఠాన్ రఫి, తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యేని ముస్లిం సోదరులు ఘనంగా సత్కరించారు.

## బీసీ బాలికల హాస్టల్లో ఘనంగా క్రాంతి- సంక్రాంతి



**నెల్లూరు టౌన్, జనవరి 7, ప్రభా తవార్త** జిల్లా కేంద్రమైన నెల్లూ రులోని భక్తవత్సల నగర్‌లోని బాలికల బీసీ సంక్షేమ వసతి గృ హంలో ఆదివారం క్రాంతి- సం క్రాంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బాలికలు వసతి గృహ ప్రాంగణాన్ని మెగాక్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా ఎం తో చక్కగా పరిశుభ్ర వాతావరణాన్ని ఏర్పరచుకున్నారు. వసతి గృహ ప్రాంగణంలో సంక్రాంతి ము గ్గులు ఆకట్టుకున్నారు. బాలికలు భోగి మంటను వేసి వేడుకలు జరుపుకున్నారు. గొబ్బెమ్మ ఆటలు పాటలు, వసతి గృహ విద్యార్థిని హరిదాసు వేషధారణ, హరిదాసు పాటలు ఎంతగానో అలరించాయి. ఈ వసతి గృహాన్ని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వై.వెంకటయ్య ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహ ఆవరణమంతా కలియతిరిగి చూశారు. మెగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాటు క్రాంతి- సంక్రాతి కార్యక్రమం చాలా భేషుగా ఉందని ప్రశంసించారు. వసతి గృహ సంక్షేమ అదికారిణి అరుణ పని తీరు పట్ల ఆయన పూర్తి స్థాయిలో సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రశంసించారు. విజయవాడలోని స్వరాజ్ మైదానంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా ఈనెల 8వ తేదీ సోమవారం నుంచి 11వ తేదీ వరకు జిల్లాలో ఉత్సవాలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలు మండల స్థాయిలో నిర్వహించి అందులో గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తారని ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రధమ బహుమతి లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతి రూ.75000, తృతీయ బహుమతి రూ.50వేలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతి లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ద వహించి విద్యార్థులను ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనే విధంగా శ్రద్ద చూపాలని సూచించారు. అంతకముందు శాంతి నగర్‌లోని కళాశాల బాలికల వసతి గృహాన్ని కూడా ఆయన సందర్శించారు. బాలికలకు అందుతున్న మెను పై ఆరా తీశారు. వసతి గృహ ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వసతి గృహంలోని స్టాకును పరిశీలించారు. అనంతరం వసతి గృహంలోని విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ వసతి గృహం నుంచి ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి పోటీలకు ఒక బాలిక ఎంపిక కావడం పట్ల ఆ బాలికను ఆయన అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి కనపర్చాలని, వివిధ పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి కనపరచాలని ఆయన సూచించారు. ఆయన వెంట వసతి గృహ సంక్షేమ అధికారిణి షేక్ ఆర్య రిజ్వాన ఉన్నారు. ఆదివారం ఉదయం బీసీ స్టడీ సర్కిల్‌ను ఆయన సందర్శించి గ్రూపు-2లో అభ్యర్థులకు ఇస్తున్న కోచింగ్ తీరు తెన్నులను పరిశీలించారు.

## జీఓ నెం.2ను ఎస్మా రద్దు చేయాలంటూ అంగన్‌వాడీల రాస్తారోకో



**రాపూరు,జనవరి7ప్రభాతవార్త** రాష్ట ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు వ్యతిరేకంగా జారీ చేసిన జిఓ నెం. 2 ఎస్మాను వెంటనేరద్దు చేయాలంటూ ఆదివారం రాపూరులో అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగాజిఓ నెం.2కు సంబందించిన ప్రతులను దగ్ధం చేశారు. అంగన్ వా డీలు తమ న్యాయపరమైన డిమాండ్‌లు పరిష్కరించాలనిగత 27 రోజులుగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే వారిపై ఎస్మా చట్టాన్ని తీసుకురావడం మంచి దికాదని ఎస్ఎఫ్ఐ మాజీ నెల్లూరు జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, అంగన్‌వాడీ నాయకురాలు కె.ప్రమీల ఆధ్వర్యంలోరాపూరులోని ఐసిడిఎస్ కార్యలయం నుండి తహశిల్దార్ కార్యలయం వరకు వారు కార్యకర్తలతో ర్యాలీగా వెల్లి రాస్తారోకోనిర్వహించారు. అనం తరం జిఓ నెం. 2కు సంబందించిన కాఫీలను తగులబెట్టారు. సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకుఈ నెలలో కనీస వేతనంలో రూ.3450 తగ్గించడం సరికాదని, పనికి తగ్గ వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, అంగ న్‌వాడీల కనీస సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.అంగన్‌వా డీనా యకులు సుభాషిణి, లత,హరిత, సుజాత, రమ్య,ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు సహయకులు పాల్గోన్నారు.

## రాపూరులో ఆయోధ్య శ్రీరామ అక్షితలు పంపిణీ



**రాపూరు,జనవరి 7ప్రభాతవార్త** ఆయోధ్య శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ నుండి వచ్చిన పవిత్ర అక్షింతలకు ఆదివారం రాపూరులోని శ్రీ రామాలయంలోపూజలు నిర్వహించి అనంతరం అక్షింతలను తలపై వుంచి కోని రామభక్తులు ర్యాలీగా పట్టణంలో జై శ్రీరామ్‌అంటూ నినాదాలు చేసుకోంటూ మద్దెలమడుగులోని శ్రీ మహా విష్ణువు,శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయం వద్దకుచేరుకున్నారు. అనంతరం అక్షింతలకు అక్కడ మహావిష్ణువు పాదల వద్ద పూజలు నిర్వహించిన అనంతరం గ్రామాలలోఅక్షింతలను ప్రతి ఇంటికి పంపిణీ చేసేందుకు రామభక్తులకు సమరసత సేవా సంస్థ భాద్యులకు, విశ్వహిందు పరిషత్‌కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఆయోధ్య నుండి వచ్చిన ఈ అక్షింతలను రాపూరు మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి హిందువు ఇంటికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు అందెన మనోహర్ స్వామి మాట్లాడుతూఈ నెల 22వ తేది ఆయోధ్యలో శ్రీరామ చంద్రుని నూతన విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్నిపండుగలా నిర్వహంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా సంస్థ భాద్యులు గణపతి,వెంకట రెడ్డి, ఆనంద్ రెడ్డి, కె.వి.రత్నం, వెంకట రెడ్డి, రాపూరు క్లబ్ ఆధ్యక్షుడు శివ పెద్ద ఎత్తున హిందూ బంధువులుపాల్గోన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే ప్రధానం



**నెల్లూరు జనవరి 7, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ అంటేనే కార్యకర్తల సంక్షేమమే ప్రధానంగా పనిచేస్తే పార్టీ అని తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని గొల్లకందుకూరు గ్రామంలో గిరిధర్‌రెడ్డి సమక్షంలో ఆ గ్రామస్థానికులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు మంచిరోజులు రావాలంటే రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి తిరుగులేని మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం చంద్రబాబు అయితేనే రాష్ట్రం అభివృద్ధిలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దారెడ్డి శ్రీనివాసులు, ఆదిశేషయ్య, ముత్యాల రమణయ్య, బోగోల శివకుమార్‌రెడ్డి, రాపిన శ్రీహరి, రాపిన కిరణ్, రమణయ్య, గుంజి అంకయ్య, మేకల కిష్టయ్య, మేకల శివ, మేకల శీనయ్య, చెరుకూరు నాగేంద్ర, తోడేటి సుధీర్, బాదెప్పుడి శారద, పాదర్తి రాధాకృష్ణ, పాదర్తి పండుకుమార్, వడ్లమూరి వెంకటస్వామి, మల్లి పెంచలయ్య, మల్లెపూల రామయ్య, బెల్లంకొండ అజయ్, రాపిన అనిల్, పముజుల ప్రదీప్, ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి ఎమ్ దయాకర్‌రెడ్డి, రంగయ్య, తోడేటి మురళి, ఎమ్ భాస్కర్‌రెడ్డి, వినుకోటి వేమయ్య, గుడి వెంకటేశ్వర్లు, గోగుల ఆంజనేయులు, గౌరవరపు బుజ్జిరెడ్డి, గుడి మధు, పోనాక హరిబాబురెడ్డి, చింతగింజల శ్రీనివాసులు, బైనబోయిన పెంచలయ్య, గుడి మస్తానయ్య, బెల్లంకొండ క్రిష్ణయ్య, తాటిపర్తి రమేష్, కొండా లచ్చిరెడ్డి, శీనయ్య, వెంకయ్య అహమద్, గుడి వేణు, కందే దయాకర్, గుడి యోగేంద్ర, గోగుల అనంతు, గోగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ విజేతలకు మెమోంటోలుఅందజేసిన పసుపులేటి దంపతులు



కావలి, జనవరి 7 ప్రభాతవార్త చెకుముకి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విజేతలకు పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్, ఆయన సతీమణి సుగుణమ్మ దంపతులు మెమోంటోలు అందజేశారు. విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం జిల్లా స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. జిల్లా నుండి 37 టీములలో 111 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. రెండు టీములు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయి. ఈ కార్యక్రమ నిర్వహణకు పసుపులేటి దంపతులు భారి విరాళాన్ని అందించడంతో జనవిజ్ఞాన వేదిక సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవికుమార్, జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉదయ్‌భాస్కర్, కృష్ణారెడ్డి, డాక్టర్ కె.సుబ్బారావు, కావలి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తోట వెంకటేశ్వర్లు, గాదిరెడ్డి హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

